
# అసాధ్యం –> సుసాధ్యం



## భగవాన్ శ్రీ వెంకయ్యస్వామి వారి

## దివ్య లీలలు

**ప్రథమ ముద్రణ : 9 June 2022**

**ప్రతులకు :**

**శ్రీ సాయిమాస్టర్ సేవాట్రస్ట్**

**సాయిమాస్టర్ నిలయం, గొలగమూడి – 524321**

**నెల్లూరు, ఆంధ్రప్రదేశ్, Ph -7019123548**

**వెల : రూ. 5/-**

**సంకలనం : నాగేష్ కానూరు**

Contact: naageshk23@gmail.com

website : www.saimastersevatrust.org

**ముద్రణ :**

మనోజ్ ప్రింటర్స్

3-2-342 & 343, చెప్పల బజార్,

కాచిగూడ , హైదరాబాద్ , సెల్: 924688738

**స్వామివారు నాగార్జునగారికి చిన్నఉద్యోగంలోఉంటే బెంగుళూరులో మంచి ఉద్యోగం ఇవ్వటం ద్వారా విశ్వాసాన్ని దృఢపరచారు. ఏమాత్రం నమ్మకం లేని తనభార్యకు అసంభవమైన పరిస్థితులలో కూడా డిగ్రీ సర్టిఫికెట్లను అందేటట్లు చేసి ఉద్యోగం ఇచ్చి నమ్మకం కలిగించారు. తర్వాత ఆ దంపతులకు సంతానంకూడా ఇచ్చి వారు సుఖసంతోషాలతో ఉండేటట్లుచేసి మొత్తంగా ఒక సంపూర్ణజీవితాన్నే ప్రసాదించారు -- ఈ క్రింది లీలలో..**

**రావూరి నాగార్జున - గాయత్రి, ఒంగోలు.**

శ్రీ వెంకయ్యస్వామి వారి గురించి విన్నాను. వారి మందిరమును దర్శించి ఉన్నాము కానీ స్వామి గురించి ఇంకేమీతెలియదు. నేను 2010 సంవత్సరంలో క్యూబా ఇంజనీరింగ్ కాలేజీలో బీటెక్ పూర్తిచేసి ఉద్యోగ ప్రయత్నాలుమీద హైదరాబాదు మరియు బెంగళూరులో తిరుగుతున్నాను. కొంతమంది సలహాలపై చిన్నచిన్న ఉద్యోగాలు, డేటాఎంట్రీ చేసి తృప్తిలేక వేరే సర్టిఫికేషన్ కోర్సులు కూడా చేశాను. కాలం మరియు డబ్బు వృధా చేశాను కాని స్థిరమైన ఉద్యోగం రాలేదు.

2014 సంవత్సరంలో గూడూరు సాయికుమార్, శివకృష్ణ స్నేహితుల సలహాపై శ్రీ వెంకయ్యస్వామివారి గురించి, దత్తస్వామి గురించి తెలుసుకుని తరచూ మాస్నేహితులను కలుసుకుంటూ శ్రీవెంకయ్యస్వామి వారి లీలలను తెలుసుకున్నాను. ఆ తర్వాత ఉద్యోగ తర్వాత ఉద్యోగ ప్రయత్నం చేస్తూ స్వామివారికృప కోసం శ్రీ గురుచరిత్ర పారాయణ చేస్తే మంచిది అని ఈ స్నేహితుల సలహా చెప్పగా పారాయణ పూర్తి చేశాను. అలా కొన్నిసార్లు శ్రీ

గురుచరిత్ర చదువుతూ కొత్త టెక్నాలజీకోర్స్ చేశాను. శ్రీ స్వామివారికృపతో నాకు బెంగళూరులోనే ఉద్యోగం రావడం జరిగింది. ఇక స్వామివారిపై భక్తి విశ్వాసాలు పెరిగి ఏ పనిచేసినా స్వామివారికి చెప్పుకుని చేయడం స్టార్ట్ చేయడం అలవాటు అయ్యింది. శ్రీ స్వామివారికృపవలన కొన్నిఉద్యోగ సమస్యలలో నుండి కూడా బయటపడ్డాను.

2017 సంవత్సరంలో నా వివాహంజరిగింది కానీ నా శ్రీమతికి "బాబాలు అన్నా స్వామీజీలు అనినా నాకునచ్చదు" అని ఖచ్చితంగాచెప్పినప్పుడు స్వామివారే తన మనసునుమార్చి తనయందు త్రిప్పుకుంటారు అనుకున్నాను. నా భార్య ఎంసీఏ(M.C.A) కోర్స్ లో కొన్నిసబ్జెక్టులు ఫెయిల్అవ్వడం జరిగింది. పెళ్లి అయిన తర్వాత బెంగుళూరులో ఉద్యోగం చేయాలని తన కోరిక. అందువల్ల వాళ్ల బంధువులకు తెలిసిన ఒక చిన్నకంపెనీలో జాబ్ లో చేరింది. జీతం లేకుండా 6 నుండి 12 నెలలు పని చేసింది. కొద్ది రోజుల తర్వాత ఆ కంపెనీ వాళ్ళు ప్రాజెక్టులు ఏమీలేవు, మేము జీతం ఇవ్వలేము ఇక మీరు ఆఫీసుకు రావడం అవసరంలేదు అనిచెప్పారు.అదే సమయములో ఎంసీఏ సప్లమెంటరీ ఫలితాలు విడుదలై అన్ని పాస్అయి ఒక సబ్జెక్టు మాత్రం రెండుమార్కులులో ఫెయిల్అయినట్టు రిజల్ట్స్ వచ్చాయి.

అప్పుడు మనస్వామివారిని తలచుకుని వారి మందిరమును దర్శించి, అవధూతలీల పుస్తకం చదవడం మొదలు పెట్టింది . అపుడే అనుకోని విధంగా మా పక్క ఇంట్లో ఉన్న ఆంటీ నాభార్యగాయత్రిని తప్పనిసరిగా ఒక ఇంటర్వ్యూ అటెండ్ అవ్వమని చెప్పి ఈ-మెయిల్ ను తనకు

పంపించింది . గాయత్రికి ఆ కంపెనీ ఏమిటో కూడా తెలియకుండానే ప్రిపేర్ అయ్యి వెళ్లడం జరిగింది. స్వామి వారి దయవలన అన్ని రౌండ్స్ మరియు చివరిఇంటర్వ్యూ కూడా క్లియర్ అయ్యాయి. వారు గడువు తీరే లోగా ఎడ్యుకేషన్ డాక్యుమెంట్స్, ఐడెంటిటీ డాక్యుమెంట్ అప్లోడ్ (కంప్యూటర్లో పంపటం) చేయమన్నారు. ఐతే గాయత్రి రెండు మార్కుల తేడాతో ఒక సబ్జెక్టు పాస్ కాలేదు. కాని విచిత్రంగా యూనివర్సిటీలో కొన్ని మార్పుల వలన ఆ రెండు మార్కులు డిఫరెన్స్ (తక్కువ వచ్చిన) ఉన్నవారినికూడా పాస్ అయినట్లుగా సర్టిఫికెట్లు ఇవ్వడం స్టార్ట్ చేశారు అని తెలిసి కాలేజీ తరుపున ఆ డాక్యుమెంట్ ను తెప్పించాటానికి ఫీజును ఇచ్చి పంపడం జరిగింది. కానీ అనుకోని ఇబ్బందుల వలన ఆ పని పూర్తిఅవలేదు. ఇలా రెండు మూడు సార్లు ఆ సర్టిఫికెట్ పని జరగకుండా ఆగిపోయింది.

శ్రీ స్వామివారికి చెప్పుకొని బాధపడి ఆ గడువులోపు ఆకంపెనీవారికి సర్టిఫికెట్స్ అప్లోడ్ చేయాలి, స్వామివారే ఈ ఉద్యోగం ఇస్తున్నారు కదా ఇక ఈ సర్టిఫికెట్స్ బాధ్యత కూడా ఆయనదేఅని నిర్ణయించుకుని అప్పుడు శ్రీ గురుచరిత్రపారాయణచేసాము. ఒకసారి అనుకోని విధంగాయూనివర్సిటీకి ప్రయాణంచేసి బయలుదేరాము.ఆ ప్రయాణములో ఒక అపరిచితవ్యక్తి కనిపించి మానుండి అన్ని వివరాలు తెలుసుకుని ఆ సర్టిఫికెట్స్ పని తనకు తెలిసిన యూనివర్సిటీ స్టాఫ్ చేత చేయిస్తాను అని చెప్పారు. విచిత్రంగా మేము యూనివర్సిటీకి చేరిన వెంటనే ఆ స్టాఫ్ హెల్ప్ చేయడం వలన నాకు సర్టిఫికెట్ పని ఈజీగా అయ్యింది. **ఇలా మనస్వామివారు కాక ఇంకెవరు చేయిస్తారు ?**

అన్ని డాక్యుమెంట్స్ రెడీ అయ్యాక మాత్రమే ఆ కంపెనీవారు మమ్మల్ని ఫోన్ చేసి డాక్యుమెంట్ అప్లోడ్ చేయమన్నారు. **అన్ని పనులు యందు శ్రీస్వామి వారు మాకు తోడుగా ఉండి ఆదుకున్నారు.**

**సంతానం :**

మాకు 2017లో వివాహమైంది కానీ ఆనారోగ్య సమస్యల వలన ప్రెగ్నెన్సీ లేట్ అవ్వడం జరిగింది. శ్రీ స్వామి వారు మాకు ఉద్యోగాలు,అన్ని సౌకర్యాలు ఇచ్చినా ఈబాధ మాత్రం ఇంకా ఉండిపోయింది.అన్నిరకాల ట్రీట్మెంట్'లు తీసుకుంటూ శ్రీ స్వామివారి చరిత్ర, గురుచరిత్ర పారాయణ చేసుకుంటూ స్వామి వారి మీద భారం వేసి, “స్వామి మీ దయ ! ఎలాగైనా మీరే మాకు ఒక బిడ్డను ఇవ్వండి” అని కోరుకొన్నాము. ఆ పారాయణం ఫలించి కొన్ని రోజుల తర్వాత ప్రెగ్నెన్సీ రావడం జరిగింది. శ్రీ స్వామివారి దయవలన ఇప్పుడు మాకు పాప పుట్టి సంతోషంగా ఉన్నాము.

**ఓం నారాయణ - ఆది నారాయణ**

**కొన్నిసార్లు ‘మెడికల్-రిపోర్ట్’లు బాగున్నాకూడా సమస్యలు మాత్రం అలాగేఉండి బాధిస్తుంటాయి. డాక్టర్లకే కారణాలు తెలియవు. అప్పుడు ఎవరు సాయపడగలరు ? కేవలం దేవుడే. తీవ్రమైన మానసికబాధని పూర్తిగా కరిగించేసి సంతానం మాత్రమే కాక అమెరికాలో మంచి ఉద్యోగం కూడా ఇచ్చి అసాధ్యాలని సుసాధ్యాలు చేసిన శ్రీ స్వామివారి లీల శ్రవణ కుమార్ గారికి జరిగింది :**

**గడ్డం శ్రవణ్ కుమార్ - విశాలి, వరంగల్(USA),**

**అసాధ్యం –> సుసాధ్యం**

వృత్తిరీత్యా నేను 2013 - 2014 సంవత్సరంలో Mphasis private limited, (సాఫ్ట్ వేర్ కంపెనీ) చెన్నై లో వర్క్ చేస్తున్నప్పుడు నాకు గూడూరు సాయికుమార్ తో పరిచయమైంది. మేము తరచూ మాటల్లో గొలగమూడి శ్రీ వెంకయ్యస్వామి గురించి ప్రస్తావనవచ్చేది. ప్రతి weekend గూడూర్'కి ఎందుకు ట్రావెల్ చేస్తున్నారు అనుకున్నప్పుడు మేము శనివారం గొలగమూడి స్వామి దర్శనానికి వెళ్తున్నాము అని సాయి చెప్పడం జరిగింది. అలా శ్రీ స్వామివారి గురించి విన్నాను.

అలా నా ప్రొబ్లెమ్స్ ను కూడా మిత్రుడు సాయి తో చెప్పినప్పుడు "శ్రీస్వామివారు చాలాపవర్'ఫుల్, అనుకున్నవి జరుగుతాయి, నువ్వు నమ్ము" అని చెప్పడం జరిగింది. నాకు పెళ్లి అయిన తరువాత కొన్ని సంవత్సరాల వరకూ పిల్లలు లేక పోవడం చేత చాలా హాస్పిటల్'లలోను, డాక్టర్లను సంప్రదించగా మీఇద్దరి ఆరోగ్యంకూడా బాగానేఉంది, రిపోర్టులు చాలాబాగా ఉన్నాయి అనిచెప్పారు. అన్నీబాగున్నప్పుడు సమస్యఏమిటి మేడం? అనిఅడిగాను.అది చెప్పడానికి నేనేమైనా దేవుడునా డాక్టర్ నే కదా! అని ఆమె బదులు చెప్పారు, అప్పుడు ఇంకా బాగా డిప్రెషన్ (మానసిక బాధ) కి గురి అయ్యాము.

ఇక ఏదైనాచేస్తే దేవుడేచేయాలి అని గట్టినిర్ణయానికి వచ్చాను. శ్రీస్వామివారి గురించి తెలిసిన తరువాత చెన్నై to నెల్లూరు ట్రైన్ లో వచ్చి శ్రీ

స్వామివారి సమాధిని దర్శించుకుని, సాయిమాస్టారు నిలయం దర్శించి స్వామివారి పుస్తకాలు తీసుకున్నాను. శ్రీస్వామి వారి జీవితచరిత్ర (అవధూతలీల) పారాయణ చేయడం మొదలు పెట్టాము . అలా తరచూ పొద్దున లేచి శ్రీ స్వామివారికి అని కొంచెం ప్రసాదం చేసుకుని Janshatabdi ట్రైన్ లో స్టార్ట్ అయ్యి నెల్లూరుకి వచ్చి అక్కడి నుంచి ఆటోలో గొలగమూడి చేరుకునే వాళ్ళము. శ్రీ స్వామి వారి దారము ఇచ్చే మందిరమునకు 108 ప్రదక్షిణలు చేయడం మరియు శ్రీ స్వామివారి ప్రసాదం తీసుకొని తిరిగి సాయంత్రం నెల్లూరు to చెన్నై Janshatabdi ట్రైన్ లో వెళ్లడం జరిగేది. అలా కొన్ని నెలలు తిరిగినా కూడా అనుకున్న పని జరగలేదు.

ఇక చివరకు పై మిత్రుల సలహా పై శ్రీ స్వామివారికి నాకు ఇష్టమైన పదార్థం వదిలి వేస్తాను అని మొక్కుకున్నాను. అలా నాకు ఇష్టమైన పెరుగు అన్నం శ్రీస్వామివారికి వదిలి వేశాను. స్వామి వారి ప్రేమను ఏమని చెప్పగలను? నేను మరియు నా స్నేహితుడు గూడూరు శివ శ్రీస్వామివారిని దర్శించినప్పుడు శ్రీ స్వామివారి ప్రసాదం పెరుగు అన్నం చివరి కప్పు నాకు మాత్రమే దొరికేది. నా వెనుక క్యూలైన్ లో వచ్చే శివకి దొరికేది కాదు, అలా రెండు మూడు శనివారాలు జరిగింది. ఈ విధంగా శ్రీ స్వామివారు పాజిటివ్ ఆలోచనలు ఇస్తున్నా కూడా మేము అనుకున్న పని జరగలేదు. Projects ప్రోబ్లెంల వల్ల నేను చెన్నైనుండిబెంగుళూరు కు relocate అయ్యాను. అందువలన గొలగమూడికి రావడం పోవడం కొంచెం కష్టంగానే జరిగేది.

పై మిత్రుల సలహాపై శ్రీ స్వామివారికి ప్రతిరోజూ ఒక టైమ్ పెట్టుకుని ఆ టైమ్'లో ప్రదక్షిణలు చేద్దాము అనుకున్నాను. ఆ విధంగా ప్రతిరోజూ ప్లాస్టిక్ Neelkamal కుర్చీలో శ్రీస్వామివారి పటమును పెట్టుకుని ప్రదక్షిణలు చేస్తూ ఉండేవాడిని. ఏది ఏమైనా స్వామికి ఇచ్చిన టైమ్ లో ప్రదక్షిణలు పూర్తి చేసుకొని మాత్రమే ఆఫీస్'కి వెళ్ళేవాడిని. అలా శ్రీస్వామివారి దయవలన కొన్ని నెలల తర్వాత నాకు ఒకబాబు పుట్టాడు, ఆ తరువాత ఒకపాప కూడా పుట్టింది. ఇలా శ్రీ స్వామివారు నాకు ఉద్యోగప్రయత్నాలలోనూ కృప చూపించారు.ఇప్పుడు అమెరికాలో కుటుంబంతో సంతోషంగా ఉంటున్నాను. కృతజ్ఞతతో ఇప్పుడు కూడా ప్రతి రోజూ ఉదయం శ్రీ స్వామివారి పటానికి నమస్కరించుకున్న తర్వాతే ఏ పనైనా మొదలు పెడతాను. ఇంట్లో ఏ ఫంక్షన్, కార్యమైనా శ్రీస్వామివారికి చెప్పుకొని మాత్రమే స్టార్ట్'చేయడం అలవాటుగా మారిపోయింది.

## ఓం నారాయణ - ఆది నారాయణ

**కొంతమంది భక్తితో స్వామి అండను ఎంతగా పొందుతారంటే యముడినే తనపనిని వాయిదా వేసేటంత. స్వామివారికి అసాధ్యం ఏది ? క్రింది లీలలో ఆమె తన దీక్షతో స్వామి అండ సంపాదించి మామగారి మరణాన్ని వాయిదా వేయించింది. నచ్చిన సంతానాన్ని స్వామివారి నుండి వరంగా పొందింది. ఆ దంపతుల నిరంతర స్మరణ, విశ్వాసం అద్భుతాలనే చేసింది.**

**వంజివాక సురేంద్ర-భారతి, గూడూరు (బెంగుళూరు).**

నేను చిన్నప్పటినుండి మా తల్లిదండ్రులతో కలిసి గొలగమూడికి వెళ్తూ వస్తూ ఉండే వాళ్లము. కానీ అన్ని దేవాలయాలు లాగానే గొలగమూడి కూడా అనుకునేవాడిని. నా ఇంజనీరింగు గూడూరులో పూర్తి అయిన తరువాత అనేక ఉద్యోగ ప్రయత్నాలు మీద తిరుగుతూ ఉన్నప్పుడు నా స్నేహితుడి ( గూడూరు శివ) వాళ్ల అమ్మగారు నాకు శ్రీ గురు చరిత్ర పుస్తకం ఇవ్వడం జరిగింది.

అలా పారాయణ చేస్తూ ఉండగా హైదరాబాదులో చిన్న ఉద్యోగం దొరికింది. శ్రీ గురుచరిత్ర పారాయణ అయినతర్వాత నేను అనుకోకుండా షిరిడి దర్శించాను. అలా హైదరాబాదులో ఉద్యోగం చేసుకుంటున్నప్పుడు ప్రతీరోజూ మనసు చికాకుగా ఉండేది. గొలగమూడికి రాలేని పరిస్థితుల్లో హైదరాబాదులోని నాంపల్లి బాబా వారి సమాధిని దర్శించమని మిత్రుడు గూడూరు సాయి కుమార్ ఇదివరకు చెప్పాడు. అలా ఒకసారి శ్రీ స్వామివారి దర్శనం చేసుకోలేకున్నానని బాధపడి శ్రీ నాంపల్లి బాబా వారి సమాధి మందిరము దర్శించాను. అక్కడ శ్రీ వెంకయ్యస్వామి వారి ఫోటోకు అప్పుడే పూజ చేయబడి ఉంది. అద్భుతం, స్వామి అనుకోగానే దర్శనమిచ్చారే అని అనుకున్నాను. ఆ సమయంలో నా దగ్గర స్వామి వారి ఫోటో గాని అవధూత లీల పుస్తకం గానీ లేవు. తర్వాత నా స్నేహితులతో మాట్లాడినప్పుడు ఆ రోజు స్వామి వారి ఆరాధన అని చెప్పడం జరిగింది.

అలా స్వామివారి ప్రేరణతో ఆరాధన రోజు శ్రీ నాంపల్లి బాబా వారి సమాధి దర్శనం చేసుకుని అక్కడ స్వామి వారి పటమునకు నమస్కరించుచున్నాను.

2012వ సంవత్సరంలో నాకు బెంగుళూరులో ఒక ఉద్యోగం వచ్చింది కానీ అది ప్రతిరోజూ నైట్ షిఫ్ట్ కావటం వల్ల రాత్రి ఆఫీస్ కు వెళ్ళాలి . అలా రోజూ నైట్ షిఫ్ట్ చేసుకుంటూ శ్రీ స్వామి వారి అవధూత లీల పారాయణ మొదలు పెట్టి మంచి ఉద్యోగం రావాలి అని మ్రొక్కుకున్నాను. నా పారాయణ పూర్తి అయిన ఐదు రోజుల్లోనే మా పాత మేనేజరు నాకు ఫోన్ చేసి బాంబేలో 20 వేల రూపాయల జీతంతో ఉద్యోగం ఇస్తాను అన్నాడు. అలా నేను బాంబే లో జాబ్ లో చేరాను.
ఆ తరువాత భారతి తో నా వివాహం జరిగింది. పెళ్లికి ముందే భారతితో శ్రీ స్వామివారి గురించి, గొలగమూడి గురించి చెప్పి, శ్రీ స్వామివారి దయవలననే నాకు ఉద్యోగంవచ్చింది, నేను శ్రీస్వామివారిని నమ్ముకున్నాను అని చెప్పడం జరిగింది. అలా నేను, నాభార్య ఇద్దరం గొలగమూడి వెళ్లి మొదటగా శ్రీ స్వామివారిని పెళ్ళికి ఆహ్వానించాలని మొదటి పెళ్లిపత్రిక ను అక్కడ ఇచ్చాము.

**తండ్రి గారి ఆరోగ్యం:**

ఆ తర్వాత కొన్ని రోజులకే మా నాన్నగారి ఆరోగ్యం బాగలేకుండా వచ్చింది. మా నాన్నగారిని ఐసీయూలో అడ్మిట్ చేశారు. డాక్టర్స్ 90% బ్రతికే అవకాశాలులేవు అని నిర్ధారణచేశారు. నేను నాభార్య ఐసీయూలో మా

నాన్నగారిని జాయిన్'చేసి వెంటనే గొలగమూడికి బయలుదేరాము, నా భార్యభారతి శ్రీస్వామివారికి ఇలా మొక్కుకున్నది "స్వామీ!మా మామగారికి పిల్లలంటే చాలాఇష్టం. అందువలన నాకు ఒకకొడుకు పుట్టేలాగా, మరియు మాబాబు నడిచి తాతా అనిపిలిచే వరకూ మామ గారిని బ్రతికించండి" అని. ఆ తర్వాత మేము గొలగమూడి నుంచి నెల్లూరు కి బయలుదేరాము బయలుదేరిన ఐదు నిమిషాలలోనే మాకు హాస్పిటల్ నుంచి ఫోన్ వచ్చింది. మీ మామగారికి కొంచెం బాగుంది ఐసియు నుండి  జనరల్ వార్డ్ కి మారుస్తున్నాము కనుక మీరు త్వరగా హాస్పిటల్ కి రండి అని చెప్పారు. ఆ తర్వాత కొద్దిరోజుల్లో డిశ్చార్జ్ అయి మామగారు మాతోనే ఉన్నారు. ***స్వామివారిని అడిగిన ఐదు నిమిషాల్లోనే హాస్పిటల్ నుంచి కాల్ రావడం ఐసియు నుండి జనరల్ వార్డ్ షిఫ్ట్ చేయడం స్వామివారి అద్భుత కృపకు గాక ఇంకేమిటి ?***

**మగబిడ్డకావాలి, మామగారు వాడితో ఆడుకోవాలి :**

నేను అలా మొక్కుకున్న తర్వాత 9 నెలలు వరకు శ్రీ స్వామివారికి నా సంకల్పం గురించి చెప్పుకుంటూ నమస్కరించుకునే దానిని. అలా స్వామివారు నేను సంకల్పించిన విధముగా మాకు మగబిడ్డను ప్రసాదించి వాడి నామకరణ, అన్నప్రాసన, మొదటి పుట్టిన రోజు పండుగలన్నీ మా మామగారు  చూసే లాగా, వాడి చేత తాత అని పిలిపించుకుని వాడితో ఆడుకునే లాగా శ్రీస్వామివారు ఆరోగ్యం ప్రసాదించారు. ఆ తరువాత కొద్ది రోజులకి మా మామగారు  కాలం చేశారు.

ఇలా అన్నీ బాగా జరుగుతూ ఉండగా మా వారికి ఉద్యోగం లో కొన్ని ఇబ్బందులు వచ్చాయి. అలా కొన్ని రోజులు ఉద్యోగం లేకపోవడం చేత నేను మళ్ళీ శ్రీస్వామివారికి మొక్కుకున్నాను, స్వామి వారిపై పూర్తి విశ్వాసం ఉంచి రెండు చీట్లు వేశాను. ఆ చీటిలో ఫలానా తారీకు లోపు ఉద్యోగం వస్తుంది అని వచ్చింది. అలానే మా వారికి ఆ డేట్ కన్నా ముందు గానే మంచి జాబ్ వచ్చింది.

మా అక్క వాళ్ల గురించి కూడా వారికి పిల్లల విషయంలో నేను మ్రొక్కుకున్నాను. శ్రీ స్వామివారు వారికి ఒక పాపను ప్రసాదించారు. పాప మొదటి పుట్టినరోజు కు స్వామికి ఆ పాపను చూపిస్తాను అని నా మ్రొక్కు, మా బావ గారు ఆ మాటను గౌరవించి మొదటిసారి గొలగమూడికి వెళ్లి దర్శనం చేసుకున్నారు

**<u>ఓం నారాయణ - ఆది నారాయణ</u>**

**ఉద్యోగంలో ఒత్తిడి తద్వారా జాబు పోవటం వంటివి మానసిక అశాంతికి కారణం అవుతుంది. ఆ పరిస్థితుల్లో ఎవరు కాపాడతారు? మనం వెంకయ్యస్వామి వారిని ఆశ్రయిస్తే మన ప్రారబ్దాన్ని కరిగిస్తారు. కుమార్ గారికి కొత్త ఉద్యోగం ప్రసాదించారు, వారి తండ్రి గారిని కరోనా నుంచి కాపాడారు .**

**గంగసాని కుమార్ రెడ్డి, గుంటూరు.**

నేను శ్రీ స్వామివారి గురించి నా మిత్రుడు గూడూరు శివకృష్ణ నుండి తెలుసుకోవడం జరిగింది. మేము విప్రో కంపెనీ లో ఒకే ప్రాజెక్టులో పని చేశాము. అప్పుడు నా మిత్రుడు అవధూత లీల పుస్తకం ఇవ్వడం జరిగింది. మేము తరచూ రామాయణంలోని లీలల గురించి చెప్పుకుంటున్నప్పుడు మా మిత్రుడు వెంకయ్య స్వామివారి లీలల గురించి, స్వామి వారు ఒక అవధూత అని చెప్పడం జరిగింది.

ఆ తరువాత కొన్ని కారణాల వలన మా ప్రాజెక్టు పని పూర్తి అయిపోయి ఇక ప్రాజెక్ట్ రెన్యూవల్ కాలేదు. ఆ సమయంలో వేరే ప్రాజెక్టులు లొకేషన్ రీత్యా దూరంగా ఉండటం వలన అవి అంగీకరించలేక పోయాను. పై కారణాల వలన మా కంపెనీ నుండి నాకు ఒత్తిడి (ప్రెషర్) ఎక్కువయ్యి, నా ఉద్యోగం పోవడం జరిగి చాలా మానసిక ఒత్తిడికి గురి అయ్యాను.

నా ఉద్యోగం పోయిన తరువాత నా మిత్రుడి సలహాపై ఎప్పుడో నాకు ఇచ్చిన అవధూతలీల పుస్తకం పారాయణ చేయడంమొదలు పెట్టాను. పారాయణ పూర్తి అయిన కొద్ది రోజులకే కొన్ని కంపెనీల నుంచి ఇంటర్వ్యూలకు హాజరుకమ్మని పిలిచారు. ఇలా నాకు ఫిబ్రవరిలో ఉద్యోగం పోయి అక్టోబర్'లో ఒక కంపెనీ ఆఫర్ ఇచ్చి జాబ్ ఇవ్వటంతో ఇప్పుడు ఆ 'ప్రోడక్ట్ బేస్డ్ కంపెనీ' లో జాయిన్ అయ్యాను.

**మా నాన్నగారి ఆరోగ్యం :**

శ్రీ స్వామి వారిని నేను ఉద్యోగ ప్రయత్నాలలోనే కాకుండా మా నాన్నగారి ఆరోగ్యరీత్యా కూడా మ్రొక్కు కోవడం జరిగింది. మా నాన్న రైతు. కరోనా టైంలో కూడా బ్యాంకుకు పోవడం-రావడం జరుగుతూ ఉండేది. ఎన్ని జాగ్రత్తలు పాటించినా కూడా కొంచెం జ్వరం,జలుబు రావడంతో మాకు కొంచెం కరోనా లక్షణాలులా అనిపించినా కూడా  నాన్నగారు మామూలు జ్వరం అని అశ్రద్ధచేశారు. ఆ లక్షణాలులను కొద్దిగా లేట్ గా గుర్తించడం వలన అది సీరియస్ అయింది. నేను శ్రీస్వామి వారిని మాత్రమే నమ్ముకుని మా నాన్నగారికి బాగయితే, కరోనా నుంచి కోలుకుంటే గొలగమూడి వచ్చి దర్శనం చేసుకుంటాను అని మ్రొక్కుకున్నాను. ఆ దయామయుడు మా నాన్న గారి ఆరోగ్యం మెరుగు చేశాడు. ఇప్పుడు కొత్త ఉద్యోగం చేసుకుంటూ శ్రీస్వామివారి పారాయణ చేసుకుంటూ ఉన్నాను. త్వరలో శ్రీ స్వామివారి మందిరము దర్శిస్తాను.

**ఓం నారాయణ - ఆది నారాయణ**

**ఓర్పు సముద్రాలను ఇంకింపచేస్తుంది,స్వామివారి హృదయాన్ని కరిగింపచేస్తుంది."మనకు వెంకయ్యస్వామి ఉన్నాడు. అంతా ఆస్వామి చూసుకుంటాడు" అన్నమాటలను నమ్మిఓర్పు, పట్టుదలతో స్వామివారి కరుణ పొందేదాకా పూజ, నమస్మరణ చేస్తూ అనుకున్నది సాధించారు కోడలి రాజేష్ దంపతులు. స్వామివారి కృప పొందటానికి మనకు ఇష్టమైన పదార్థాలను తినటం వదలుకోవటం, దీక్ష చేయటం మన తలరాతను మార్చుకోవటానికి ఒక మంచి మార్గం.**

**కోడాలి రాజేష్, (సత్యనారాయణపురం, దెందులూరు మండలం, పశ్చిమ గోదావరి జిల్లా.) ఉద్యోగం: హైదరాబాద్.**

2006వ సంవత్సరములో బీటెక్ చదువు కోసం గూడూరు వచ్చాను ఇక్కడ మొదటి సంవత్సరము లోనే శివ పరిచయం అయ్యాడు అతని ద్వారా గొలగమూడి వెంకయ్య స్వామి గురించి విని అతనితో గూడూరులో ఉన్న నాలుగు సంవత్సరములు శ్రీ స్వామివారి దర్శనం చేసుకుంటూ ఉండేవాడిని. కానీ నిజానికి ఆ నాలుగు సంవత్సరములు శ్రీ స్వామివారి మహిమలు శక్తులు తెలిసేవి కావు కానీ వచ్చిన ప్రతిసారి మనస్ఫూర్తిగా సమాధి దర్శనం చేసుకునే వాడిని. ఇలాగా ఈ నాలుగు సంవత్సరములు నాకు శ్రీ సాయి పైన మరియు శ్రీ వెంకయ్య స్వామి పైన భక్తిశ్రద్ధలు పెరిగాయి.

నా చదువు పూర్తయిన వెంటనే ఉద్యోగ ప్రయత్నాల కోసం 2010వ సంవత్సరంలో చెన్నై వెళ్లాను కానీ నా చదువు తగ్గట్లు సరైన జాబ్ దొరకలేదు. ఒక కాల్ సెంటర్లో అతి తక్కువ జీతానికి నాలుగు నెలలు పనిచేశాను వెంకయ్య

స్వామి దయవలన వెంటనే నా చదువుకు తగ్గట్లు ఒక software జాబ్ బెంగుళూరు లో వచ్చింది వెంటనే జీతం తక్కువైనా కూడా అక్కడ join అయ్యాను కానీ రెండు సంవత్సరములు అతి తక్కువ జీతంతో చాలా కష్టంగా గడిచింది.

రెండు సంవత్సరముల తర్వాత మళ్లీ స్వామి దయవలన టీసీఎస్ కంపెనీలో జాబ్ వచ్చి హైదరాబాదు వెళ్లాను అక్కడ నుంచి వెంటనే onsite ( విదేశాలకు ) పంపారు. అక్కడ అంతా బాగానే ఉండి, నా ఎద్యుకేషన్ లోను తీర్చుకొని, అమ్మ వాళ్ళకి ఒక ఇల్లు కట్టించి, నా పెళ్ళికి కూడా సరిపడే డబ్బు సమకూర్చుకున్నాను.

తర్వాత మళ్లీ ఇండియా రాగానే మంచి సంబంధం కుదిరి మంచిగా పెళ్లి చేసుకుని ఫ్యామిలీతో హైదరాబాదు లో స్థిరపడ్డాము. నా భార్య కూడా ఉద్యోగస్తురాలు అవడం వలన ఒక సంవత్సరం పిల్లల గురించి ఆలోచించకుండా హ్యాపీగా గడుపుతున్నాను. రెండు సంవత్సరముల తరువాత కూడా పిల్లలు పుట్టక పోయే సరికి డాక్టర్ ని కలవడం ప్రారంభించాము డాక్టర్ హాస్పిటల్ ల చుట్టూ తిరుగుతూ వారు చెప్పిన మందులు, ఇంజెక్షన్లు వాడడం జరుగుతూ ఉండేది ప్రతినెలా శుభవార్త కోసం ఎదురు చూడటం ప్రెగ్నెన్సీ వచ్చినట్లు వచ్చి రాకపోవడం మరియు ప్రతి నెల నిరుత్సాహ పడటం జరుగుతుండేది కానీ అసలైన కారణం తెలియడంలేదు.

ఇంకా నాకు ఒక ఆరు నెలలు ఆఫీసు పని మీద వేరే దేశం వెళ్లాల్సి వచ్చింది ఇక ఈ ఆరు నెలలు మళ్ళీ హాస్పిటల్ చుట్టూ తిరగడం ఆపివేసి ఇల్లు కొనుక్కోని

ఆ పనులలో నిమగ్నమై ఉన్నాము నేను తిరిగి వచ్చేసరికి హైదరాబాదులో సొంత ఇల్లు కొనుక్కొని ఉన్నాము.

ఇప్పుడు మళ్లీ పిల్లల కోసం ప్రయత్నాలు చేసాము మూడు నెలలు ట్రై చేసి ఏమీ ప్రయోజనం లేక మళ్ళీ హాస్పిటల్ మార్చి అక్కడ ట్రీట్మెంట్ స్టార్ట్ చేశాను అక్కడ కూడా ప్రతినెల ఇంజెక్షన్లను మందులు ఏవేవో చేస్తున్నారు కానీ ఏంటి ప్రాబ్లం అని మాత్రం చెప్పడం లేదు అంటున్నారు  ప్రతి నెల కన్ఫర్మ్ అయ్యిది అంటున్నారు కానీ అవ్వడం లేదు.

అలాగా మాకు ఒక ఆరు నెలలు హాస్పిటల్- ఆఫీసు- ఇల్లు ఈ మూడింటి లో ఎక్కడెక్కడో తిరుగుతూ ఉండే వాళ్ళం. చాలా అలసిపోయాము. మాలో మేమే బాధపడే వాళ్ళము.

మళ్లీ నేను నా స్నేహితుడు శివని కలిసి అన్ని బాధలు చెప్పుకున్నాను, అతను సరే ఈసారి గొలగమూడి వెంకయ్య స్వామి దర్శనం చేసుకుని స్వామి పారాయణం చేసుకో అన్నాడు కానీ నా పని ఒత్తిడి వలన కుదరడం లేదు అన్నాను, కానీ శివ నాలో ధైర్యం నింపి అతను గొలగమూడి వెళ్ళినప్పుడు నా గురించి స్వామివారికి చెప్పి ప్రార్థించేవాడు. ఒక సంవత్సరం అంతా మేము, మా అత్తగారు, మా  అమ్మగారు అందరి దేవుళ్లకు ప్రార్థించే వాళ్ళం.

ఈసారి డాక్టరు ఇంకా ప్రాబ్లం తెలియడం లేదని ఏవేవో టెస్టులు చేయించుకోమంది అది కష్టం అయినా కానీ డిసెంబర్ 2019లో చేయించుకున్నాము ఆ రిపోర్టు పట్టుకొని డాక్టర్ దగ్గరికి వస్తే tubes

మూసుకున్నాయి సాధారణంగా ప్రెగ్నెన్సీ రాకపోవచ్చు ఐవిఎఫ్ కి వెళ్లాలి మీరు ప్రిపేర్ గా ఉండండి అని చెప్పింది.

ఆ మాటలతో మాకు ఏమీ అర్థం కాలేదు ఇంటికి వచ్చి ఏడుస్తూ ఉన్నాము ఏం చేయాలో తోచడం లేదు మళ్ళీ శివకి ఫోన్ చేసి చెప్పుకున్నాను అతను మనకు వెంకయ్య స్వామి ఉన్నాడు అంతా స్వామి చూసుకుంటాడు నువ్వు ధైర్యంగా ఉండి స్వామి పారాయణం స్టార్ట్ చేసి వెనువెంటనే (ఇమీడియట్ గా) గొలగమూడి వెళ్లి స్వామి దర్శనం చేసుకుని ఒక నిద్ర చేసి బాధలు అన్ని స్వామి సమాధికి చెప్పుకో అన్నాడు.

ఇక వెంటనే నేను పారాయణ చేయడం స్టార్ట్ చేశాను కానీ పని ఒత్తిడి వలన మనస్ఫూర్తిగా చదవలేకపోయాను మళ్లీ డాక్టర్ దగ్గరికి వెళ్లి మేము IVF చేయించుకోలేము ఇంకా ఏదైనా పరిష్కారం చెప్పమన్నాను డాక్టర్ సరే ఇంకో డాక్టర్ దగ్గరికి పంపుతాను ఆయన ఎక్స్పీరియన్స్డ ఆ ట్యూబ్ క్లీన్ చేసి ఓపెన్ చేస్తారు , కానీ అది కూడా పని చెయ్యక పోతే మీరు ఇంక ఐవిఎఫ్ కి వెళ్లాల్సిందే తప్పదు అని చెప్పారు. మేము మళ్లీ సాయిబాబాని, వెంకయ్య స్వామిని తలచుకుని మళ్లీ నెల ఆ డాక్టరు అపాయింట్మెంట్ తీసుకొని జనవరి 2020 లో పరగడుపున వెళ్ళాము. అక్కడ మార్నింగ్ అనగా వెళ్ళాము డాక్టర్ రావడం లేటు. మేము ఇద్దరం ఒక పక్క ఆఫీస్ కి వెళ్లాలి. ఇక్కడ మా ఆవిడ బాబాను తలచుకొనుటు ఉంటే, బాబా నువ్వే వచ్చి వాటిని క్లీన్ చెయ్యి అని మా అత్తగారు అదేపనిగా తలచుకుంటున్నారు. నేను కూడా వెంకయ్య స్వామి నే ప్రార్థిస్తూ ఉన్నాను, డాక్టరు బాగా ముసలాయనగా ఉండి తెల్ల బట్టలు వేసుకుని

చాలా లేటుగా వచ్చారు. లేటుగా వచ్చినా కానీ వెంటనే మా ఆవిడని లోపలికి తీసుకు వెళ్లి కొన్ని నిమిషాలలో టెస్ట్ చేసి ఏమీ లేదమ్మా అంతా బాగుంది అని చెప్పాడు. మేము అందరం ఆ వెంకయ్య స్వామే వచ్చి క్లీన్ చేశాడు అని నమ్ముతున్నాము ఎందుకంటే ఆ రూపము మాటలు అన్ని స్వామి వారి వలెనే ఉన్నవి. ఇక వెంటనే ఆ రిపోర్టులు తీసుకువెళ్లి ఆ లేడీ డాక్టర్కు చూపించాం ఆవిడ ఇప్పుడు ఇచ్చిన డాక్టర్ రిపోర్ట్ బాగానే ఉంది ఒక రెండు నెలలు ట్రై చేయండి అని చాలా మందులు ఇచ్చింది రెండు నెలల తర్వాత కూడా రాకపోతే మీరు ఐవిఎఫ్ చేసుకోవాలి అని భయపెట్టింది.

ఇక వెంటనే నేను గొలగమూడి, తిరుమల వెళ్లాను, నా భార్యతో నేను శివ చెప్పినట్లు గొలగముడి చేరుకుని సమాధి దర్శనం చేసుకుని నిద్ర చేసి స్వామివారి పారాయణం బుక్స్, స్వామి వారి పటాన్ని మా ఇంట్లో పెట్టుకుని రోజు పూజ చేస్తూ ఉన్నాను . ఇక ప్రపంచమంతా కరోనా వైరస్ వచ్చింది అని ఉద్యోగులంతా ఇంటి దగ్గర పని చెయ్యటమే. అందువల్ల మా అత్తగారింటికి వెళ్లాము ఇద్దరికీ కొంచెం రెస్టు దొరికింది.

మళ్లీ శివ ని అడిగాను "ఏం చేయమంటావు?" అని. ఈసారి "పారాయణ మనస్ఫూర్తితో పూర్తిచేసుకుని ప్రెగ్నెన్సీవస్తే నీకుఇష్టమైనపదార్థాలు వదిలేస్తాను" అని అనుకో మన్నాడు.

ఈసారి మనస్ఫూర్తిగా పారాయణ స్టార్ట్ చేసి ప్రెగ్నెన్సీ వస్తే ఇప్పటినుండి ప్రెగ్నెన్సీ వచ్చి బేబీ పుట్టి ఇద్దరు ఆరోగ్యంగా ఉండే దాకా మాంసాహారం తినను అని చెప్పుకున్నాను. ఒక పక్క మా అత్తగారు సాయి దివ్య పూజ చేస్తూ ఉన్నారు

అత్తగారు కూడా ప్రెగ్నెన్సీవస్తే గురుచరిత్ర ఇంకా సాయిసచ్చరిత్ర చదువుతానని మ్రొక్కుకున్నది.

నా పారాయణ పూర్తయ్యే రోజు మరియు మా అత్తగారు సాయి దివ్య పూజ పూర్తయ్యే రోజు ప్రెగ్నెన్సీ టెస్ట్ చేసుకుంటే ప్రెగ్నెన్సీ నిర్ధారణ అయ్యింది అని రిపోర్ట్ వచ్చింది. ఇంక మా ఆనందానికి అవధులు లేవు ఎన్ని సంవత్సరాలు రాని ప్రెగ్నెన్సీ ఎంతమంది డాక్టర్లకి చూపించినా రాని ప్రెగ్నెన్సీ ఎన్ని మందులు ఇంజెక్షన్లు వాడినా రాని ప్రెగ్నెన్సీ ఇప్పుడు వచ్చింది ఇది అంతా కేవలం స్వామి వారి దయ మాత్రమే.

ఈ తొమ్మిది నెలలు స్వామివారి పారాయణ ,స్వామివారి పూజ అనుకున్నట్టు మాంసాహారం తినకుండా ఉన్నాను. 9 నెలలు స్వామివారే మాఆవిడను లోపలి బిడ్డను జాగ్రత్తగా కాపాడుతూ వచ్చారు. ఒకసారి బేబీ మెదడులో ద్రవం ఎక్కువ ఉంది అన్నారు అది కూడా డెలివరీఅయ్యేసరికి అది కూడా స్వామివారు నయంచేశారు. అలాగే మాఆవిడకూడా ఈతొమ్మిది నెలలూ దివ్యపూజ చేయటం, వెంకయ్యస్వామిని పూజిస్తూ గడిపింది. చివరిగా 30 డిసెంబర్ 20 మా ఆవిడకి సి-సెక్షన్ లో పండంటి మగబిడ్డ పుట్టాడు. పుట్టిన తర్వాత బాబు, అమ్మ ఆరోగ్యంగా ఉన్నారు. స్వామివారి కృప మరియు నమ్మకం వలననే మేము ఇప్పుడు తల్లిదండ్రులము అయ్యాము. బాబుపుట్టినవెంటనే నా ఆనందానికి అవధులు లేవు. వెంటనే శ్రీస్వామివారికి కృతజ్ఞతలు చెప్పుకొని త్వరలో బిడ్డతో గొలగమూడి చేరి శ్రీవెంకయ్యస్వామివారి సమాధిదర్శనం చేసుకుంటాను అనుకొన్నాను.

చివరి మాటగా శ్రీ వెంకయ్య స్వామిని నమ్ముకుని నమ్మకంతో స్వామివారిని ప్రార్థిస్తే మనకు కావలసిన వాటిని ఎంత కష్టమైనవైనాసరే, కొంచెం లేటుగా అయినా ఇచ్చి తీరుతాడు. మనం శ్రీస్వామిని పూజిస్తూ వేచి ఉండాలి అంతే.

**ఓం నారాయణ - ఆది నారాయణ**

**భగవాన్ వెంకయ్యస్వామి వారు కేవలం చిన్న,పెద్ద కష్టాలు మాత్రమే తీర్చే మహాత్ములు కాదు. వారు మహా విష్ణువు, కాబట్టి మోక్షాన్ని కూడా అవలీలగా ప్రసాదిస్తారు. మనం కోరుకోవాలి అంతే...శ్రీ పెసల సుబ్బరామయ్య గారికి మోక్షం ప్రసాదించినట్లు వ్రాతపూర్వక హామీ కూడా ఇచ్చారు. ఆ చీటిని చదివిన అదృష్టవంతులు అనంత లక్ష్మి గారు.**

**చీర్ల అనంతలక్ష్మి గారు, బెంగుళూరు 8th Sep. 2021**

2002 సం|| మొదట్లో గాని 2001సం|| చివర్లో గాని నేను, మా నాన్నగారు, మా చెల్లి శ్రీదేవి మద్రాసు వెళ్ళి తిరుగు ప్రయాణంలో గొలగమూడి వచ్చాం. స్వామి దర్శనం చేసుకొని సాయిమాష్టర్ నిలయంనకు వచ్చేసరికి హారతి అయ్యి శ్రీ సుబ్బరామయ్య గారి సత్సంగం జరుగుతోంది. ఒకళ్ళో యిద్దరో ఉన్నారు. సత్సంగంలో స్వామి యిచ్చే చీటీల ప్రస్తావన వచ్చిందనుకుంటా. నేను వింటూ స్వామి చీటీలపై స్వామి హస్త స్పర్శ ఉంటుందికదా అని ఆలోచిస్తున్నాను. సార్ (సుబ్బరామయ్య గారి) తో, “స్వామి వ్రాసిచ్చిన చీటీలు ఎవరైనా దాచుకున్నారాండి?” అని మాత్రం అడిగాను. కొంత మంది దగ్గర ఉన్నాయని చెప్పారు.

సత్సంగం అయిపోయింది. సార్ వాళ్ళింటికి వెళ్ళిపోయారు. ఒక అరగంటలోపు వాళ్ళ అబ్బాయి శేషయ్య గారు వచ్చి, “నాయన మీకు చూపించమన్నారు“ అని నాకు ఒక చీటీ యిచ్చారు. అది వెంకయ్యస్వామి స్వామి వారు సార్‌కి వ్రాసిచ్చినది. ఒక చిన్న పుస్తకంలో ఒక పేజీసైజు. దాంట్లో 4లైన్లు ఉన్నట్టు గుర్తు. చదవచ్చో లేదో అనుకుంటూ సార్ పంపించారని చదివేశాను. చీటీ వ్రాసిచ్చిన తేది , స్థలం గుర్తులేవు. చివరి లైను మాత్రం చదివి చాలా ఆశ్చర్యపోయాను. అది **“ఈయనకి(సార్ కి) ఈ జన్మలోనే ముక్తి వస్తుంది”** అని స్వామి వ్రాసిచ్చారు. అప్పటి వరకు స్వామి కష్టాలు తీర్చిన లీలలే విన్నాను. ముక్తికూడా స్వామి చాలా సులువుగా యిస్తారని ఆశ్చర్యపోయాను.

ఆ తరువాత నేనుఎప్పుడు గొలగమూడివచ్చినా, సార్‌ని చూచినప్పుడు ఎప్పుడో ఈయనకు ముక్తి వచ్చేస్తుంది అనుకునే దానిని. కాని ఆయన అప్పటికే జీవన్ముక్తులని నాకు తెలీదు.

**ఓం నారాయణ - ఆది నారాయణ**

**“అవధూతలీల-పారాయణం” ఎన్ని అనూహ్యమైన ఫలితాలను ఇస్తుందో చెప్పలేము. సైకిల్ యాత్రలు, 5 సార్లు పాదయాత్రలు, నిరంతర పారాయణం, ప్రార్ధనలు- అసాధ్యాలైన పనులనైనా సుసాధ్యాలుచేసి తీరుతాయి అని శ్రీ ఉమామహేష్ గారి అద్భుతమైన అనుభవాలు నిరూపించాయి.**

## వై. ఉమామహేశ్వరరావు, Police constable, అనంతపురం

నేను శిరిడి సాయిబాబా వారి భక్తుడను. నాకు మందు,పేకాట, సిగరెట్లు చాలా చెడు అలవాట్లకు లోబడి ఉండేవాడిని. నన్ను ఎవరూ గౌరవించేవారు కారు. కాని మనసులో మారాలని అనిపించేది. 2003 సంవత్సరం జనవరి నాటికి నాకు ఉన్న అన్ని చెడు అలవాట్లు మందు సిగరెట్టు పేకాట ఇలాంటి అలవాట్లని మాని వేసుకోవాలని శిరిడి సాయిబాబాకు ఒట్టు పెట్టుకున్నాను. ఆ తర్వాత 2003 ఆగస్టు 26వ తారీఖున డీఐజీ ఆఫీసు దగ్గర నాకు డ్యూటీ వేశారు. అప్పుడు డి.ఐ.జి. గన్ మాన్ ఒక అతను తన pistol (గన్) ను పోగొట్టుకున్నాడు. అందువల్ల అతన్ని అక్కడ ఉన్న నాతో పాటు నలుగుర్ని ఎస్పీ గారు సస్పెండ్ చేశారు అందులో మా ప్రమేయం యేమాత్రం లేకున్నా కూడా పక్కన ఉండటం వల్ల మేము సస్పెండ్ అయినాము. అది పోలీసులంతా ఆలోచించుకొని తెఫ్ట్ కేస్ లాగా కాకుండా మిస్సింగ్ కేస్ పెట్టారు. ఐదు మంది ని సస్పెండ్ చేశారు (సస్పెన్షన్ 105 రోజులు ). ఆ సమయంలో నేను 16సార్లు శిరిడి సాయిబాబా చరిత్ర చదివేను.

అప్పటివరకు నాకు గొలగమూడి కాని , వెంకయ్యస్వామి వారు కాని తెలియదు.వరసకు అన్న అయిన శేషసాయిరాజుగారు కలిసి గొలగమూడి శ్రీ వెంకయ్యస్వామి చాలా పవర్ఫుల్, “మనం భక్తి తో పిలిస్తే శరీరంతోకూడా మన ఇంటికి వచ్చి భోజనంచేస్తారు” అని చెప్పి అవధూత లీల పుస్తకం కూడా ఇచ్చాడు .

ఈ శేష సాయిరాజుగారుకు స్వామి భక్తుడు పెసల సుబ్బరామయ్య సార్ తో కూడా చాలా పరిచయం ఉంది. అవధూత లీల పుస్తకాలు కొనుక్కుని వచ్చి మరీ మా ఊరిలో అందరికీ పంచేవాడు.

ఎందుకో తెలియదు, నాకు వెంటనే చాలానమ్మకం కుదిరింది. నెల్లూరు ఎక్కడుందో తెలియదు గొలగమూడి ఎక్కడుందో తెలియదు ఎప్పుడూ కూడా రాలేదు. అప్పుడు స్వామివారికి మొక్కుకున్నాను. తెల్లనిబట్టలు కొనుక్కుని బాబాడాలర్లు మెడలో వేసుకుని ఇరవైఒక్కరోజులు దీక్షగాఉండి మూడు సప్తాహాలు(21రోజులు)పారాయణచేసి గొలగమూడి చేరుకొని స్వామికి ఇలా చెప్పుకున్నాను. “స్వామీ! నన్ను ఈసస్పెన్షన్ నుంచి కాపాడితే (revokeచేస్తే) మళ్ళీసంవత్సరం గొలగమూడికి సైకిల్ పై వస్తాన” ని మ్రొక్కుకున్నాను.

గొలగమూడి నుంచి తిరిగి అనంతపూర్ కి రాగానే ఎస్పీ గారు నన్ను పిలిపించి ఇందులో నీ ప్రమేయం ఏమీ లేదు డ్యూటీ బాగా చేసుకో అని ఆ సస్పెన్షన్ను ఎత్తివేశారు (స్వామి అనుగ్రహం మరియు ఆ పారాయణ ఫలితం వలననే ). నేను శ్రీ స్వామి వారికి కృతజ్ఞతలు చెప్పుకొని నా మ్రొక్కు ప్రకారం ఆ తర్వాత సంవత్సరం సైకిల్ వేసుకుని గొలగమూడి కి వెళ్లాను.

అప్పటికీ ఇంకా ఆపిస్తోలు ఎవరుదొంగిలించారు అనేది తెలియలేదు గతంలో నా క్యారెక్టర్ బాగా లేదు కాబట్టి అక్కడ ఉన్న వారు నేనే దొంగతనం చేసి ఉండవచ్చు అనికూడా అనుకున్నారు. ఎవరూకూడా నాతోసరిగా

మాట్లాడకుండా అనుమానంగా చూస్తూ ఉంటున్నారు. అప్పుడు నేను శ్రీ స్వామి వారికి మరల ఇలా మొక్కుకున్నాను "***స్వామీ! నాకు చెడ్డపేరు వస్తుంది ఈ తప్పు నేను చేయలేదు కనుక పిస్తోలు ఎవరు దొంగిలించారు తెలిస్తే నేను మళ్ళీ గొలగమూడికి మళ్ళీ సంవత్సరం కుడా పాదయాత్ర చేసుకొని వస్తాను."*** **అని మొక్కుకున్నాను.**

నేను ఇలా గొలగమూడిలో మొక్కుకుని ఇంటికి చేరగానే ఆపిస్తోలు ఎవరు దొంగిలించినదీ తెలిసింది. ఎస్పీగారు అతనికై అరెస్ట్'కి ఆర్డర్ ఇచ్చారు. అది తెలుసుకొని అతను abscond అయ్యాడు. ఆ విధంగా pistol దొంగలించినవారుదొరికి స్వామికృపతో మామీదఉన్న నింద తొలగిపోయింది. ఆ తర్వాత నేను **ఐదుసార్లు గొలగమూడి కి పాదయాత్ర చేశాను**.

నా వివాహం మా అక్క గారి కూతురు తో జరిగింది. అంటే మాది మేనరికం. నా బ్లడ్ గ్రూపు మరియు నా భార్య బ్లడ్ గ్రూపు ఏబి పాజిటివ్ ( AB+). మా పిల్లల బ్లడ్-గ్రూపు కూడా ఏబిపాజిటివ్. ఈ మేనరికం వలన మా పెద్దమ్మాయి కి రక్తంలో ప్లేట్లెలెట్స్ తగ్గిపోయి, కుడిచెయ్యిపై మోచేయిదగ్గర కొన్ని అంగుళాలువరకు నీలంగా మారిపోయింది, ఎడమకాలుపై మోకాలి దగ్గర కూడా కొన్ని అంగుళాలు వరకు నీలంరంగులో మారిపోయింది. వెంటనే స్కిన్ స్పెషలిస్ట్ దగ్గరికి తీసుకోకపోతే ఆయన "హెచ్.సి.జి. హాస్పిటల్, అమెరికన్ ఆంకాలజీ, బెంగళూరులో ఉంది,అక్కడికి తీసుకు పొండి" అని చెప్పారు.

బెంగళూరులో వెంకటన్ అనే లాయర్ కి మా తమ్ముడు ఫోన్ చేసినప్పుడు వాళ్ళ పాపకి కూడా ఇలాంటిలక్షణాలే ఉన్నాయి - **"ఇది లుకేమియా క్యాన్సర్, ట్రీట్మెంట్ ఇప్పిస్తున్నాను. దీనికి ఐదులక్షలవరకు ఖర్చుఅవుతుంది కానీ నయం అవుతుంది"** అని చెప్పారు. మీరు వచ్చేయండి అని అన్నారు. నేను ఎక్కడికి వెళ్ళినా కూడా అవధూత లీల పుస్తకం నా వెంట తీసుకుని వెళ్తూ ఉంటాను. అలాస్వామివారిపుస్తకం చదువుకుంటూ పాపను తీసుకుని బెంగళూరుకు బయల్దేరాను. బెంగుళూరు చేరుకునే లోపల అవధూతలీల పుస్తకాన్ని వదలకుండా మొత్తం చదివేశాను. రాత్రికి హాస్పిటల్'కి చేరుకున్నాము. అప్పుడు హాస్పిటల్లో బ్లడ్ టెస్ట్ కి ఇచ్చాము, పొద్దున రిజల్ట్ వస్తుంది అని చెప్పారు. నేను రాత్రంతా కూడా అవధూతలీల పుస్తకాన్ని వదల్లేదు ఆ తర్వాత పొద్దున్నే లేచి తలస్నానం చేసి మళ్ళీ అవధూతలీల చదువుతూనే ఉన్నాను. హాస్పిటల్ కి చేరుకొని అక్కడ కూడా చదువుతూనే ఉన్నాను. అక్కడ కూడా బాధపడుతూ కూర్చున్నాను,11సంవత్సరాలు చిన్నపాపకి క్యాన్సర్ వచ్చేసింది,చాలా ఇబ్బందిగా ఉంటుంది కదా అని స్వామిని పదే పదే ప్రార్థిస్తూ ఈ పుస్తకాన్ని తన్మయత్వంగా చదువుతూ అక్కడ కూర్చున్నాను. ప్లేట్లెట్స్ ఐదువేలకు పడిపోయినాయి, కానీ క్యాన్సర్ అయితే లేదు అని నిర్ధారణ అయింది.

ఆ రోజు ఆ పాపను చూస్తూ ఉంటే ముఖం వెలిగిపోతూ ఉంది ఆ ముందు రోజు స్వామివారు నాకు స్వప్నములో కనిపించారు. ముగ్గురం ట్రయాంగిల్ షేపులో కూర్చున్నాము. వెంకయ్య స్వామి వారు తూర్పుకు తిరిగి కూర్చున్నారు ఒక కాలు మడిచి పెట్టుకుని ఇంకో కాలు నిలబెట్టినట్టు అదే పోజు లో కూర్చున్నారు గోచీ మాత్రం ఉంది స్వామివారికి ఎదురుగా మా మిత్రుడు ఈశ్వరరెడ్డి

కూర్చున్నాడు స్వామికి ఎడమవైపుననేనుకూర్చున్నాను-అంటే త్రిభుజాకారంగా అందరంకూర్చున్నాం. అప్పుడు స్వామివారు నావైపుకు చేయి చూపించి నా స్నేహితుడి తో **అయ్యా చూడయ్యా, బిడ్డకు బాగాలేదు అని బాధ పడుతున్నాడు బిడ్డకు నారక్తం ఇచ్చినానయ్యా చూడయ్యా! ఇక ఆయన్ను బాధపడొద్దు అనయ్యా!** అని చెప్పారు.

ఆ డాక్టర్ పేరు వినీత్ గుప్తా. మా పాపనుచూసి ( పాప ముఖం చాలా కాంతితో వెలిగి పోతుంది) ఏ అమ్మా నీకుబాగుందా? అనిఅడిగారు పాప చాలా హుషారుగా ఉండి 'నాకుబాగుంది' అని చెప్పింది. కాని ప్లేట్లెట్స్ చూస్తే ఐదు వేలు (కనీసం1,50,000 ఉండాలి) మాత్రమే ఉన్నాయి . అప్పుడు డాక్టర్ గారు మాకు వెంటనే ప్లేట్లెట్లు తె ప్పించండి అని చెప్పారు తల్లిదండ్రులు మేము మాకు ఏబి పాజిటివ్ సార్ అని చెప్పాను. హైదరాబాదులో రాంబాబు అనే వ్యక్తికి ఫోన్ చేసి అడగడం జరిగింది అతడు " అన్నా మాబావది కూడా ఎబి పాజిటివ్. ఆయన కూడా బెంగళూరులోనే ఉన్నాడు" అని చెప్పి నాకు మొబైల్ నెంబర్ ఇచ్చాడు. ఆయనను పిలిస్తే సాయంత్రం5 గంటల లోపు వచ్చి పాపకు ప్లేట్లెట్స్ ఇచ్చాడు ఆయన కూడా వెంకయ్య స్వామి వారి భక్తుడే. ఆ తర్వాత మేము కృతజ్ఞతతో గొలగమూడి వెంకయ్య స్వామివారిని దర్శించుకున్నాము కానీ ప్లేట్లెట్లు మాత్రం ఇంకా 27,000 మాత్రమే ఉన్నవి. ఆతర్వాత హైదరాబాదు అపోలో ఆసుపత్రికి తీసుకువెళ్లి అక్కడ ట్రీట్మెంట్'చేయించాను.అక్కడ 70000 నుంచి 80,000, తరువాత లక్ష వరకు వచ్చాయి. అక్కడి నుండి ఇక పెరగలేదు ఆరు నెలల వరకు చాలా కష్టపడ్డాను. కాని ఇంకా అవధూత లీల వదలకుండా చదువుతూ ఉన్నాను. ఆ తర్వాత నాకు ఒక స్వప్నం వచ్చింది -

కలలో స్నేహితుడు ఈశ్వర్ రెడ్డి ఇంటి ముందు గా పోతుంటే  వాళ్ళ అబ్బాయి (చిన్నపిల్లవాడు) మరియు ఈశ్వర్ రెడ్డి ఉన్నారు. తమ్ముడు ఈశ్వర్ రెడ్డి నాతో అన్నాడు అయ్యా మాఅబ్బాయికి వెంకయ్యస్వామి ఏమో చెప్పాడంట! ఇదిగో విను అన్నాడు. ఏంది నాయనా అని నేను అడిగితే ,  పెద్దయ్యా! నువ్వు అక్క కు బాగా లేదని బాధ పడుతున్నావట కదా, వెంకయ్య స్వామి నాకు చెప్పినాడు అక్కకు బాగుంటుందని. నువ్వేం బాధపడకు అన్నాడు. తరువాత ఆ పొద్దున మెలకువ రాగానే మళ్లీ ప్లేట్లెట్స్ టెస్ట్ చేయించాను ఆశ్చర్యంగా 275000 ఉన్నాయి.90 వేలు-1లక్ష  వరకు ఉండేటివి రెండు లక్షల 75 వేల కి వచ్చేసరికి నేను చాలా ఆనందపడ్డాను.

ఇప్పటికీ ఆ రెండు లక్షల 75 వేల ప్లేట్లెట్స్ అలాగే ఉన్నవి రక్తము లో. అన్ని  సరిపడేంతగా ఉండి ,ఇప్పుడు పాప ఆరోగ్యంగా ఉన్నది.

***ఇది కేవలం అవధూత లీల గ్రంథ మహత్యం శ్రీ స్వామి వారి మహత్యం.***

**ఓం నారాయణ - ఆది నారాయణ**

**కొన్ని సమస్యలు కొంతమందికి చిన్నవి.కాని  అవే కొంతమంది కి చాలా పెద్దవై మనస్సుని బాధించి, దిగులుపెట్టి, నిద్రకూడా పోనివ్వవు. కరుణాసముద్రుడు వెంకయ్యస్వామి వారు  వాటిని కూడా పరిష్కరించి భక్తులకు మనస్శాంతిని, విశ్వాసాన్ని పటిష్ట పరిచారు.  శ్రీ బాలయ్య గారికి  స్వామివారు కలలో దిగులు**

**పడవద్దని చెప్పి నిదర్శనంగా బ్యాంకు వారే తమంత తామే ఫోన్'చేసి మరీ డాకుమెంట్స్ ఇచ్చేటట్లు చేసారు .**

Tinnavelli బాలయ్య గారు, రిటైర్డ్ హెడ్ మాస్టర్, మార్కాపురం,

2007 సం|| కి ముందు నాకు 3లక్షల పైగా విలువ చేసే ఆస్తి ఒకటి ఉండేది. ఆ ఆస్తి పత్రాలు నా దగ్గరే ఉన్నా, దానికి సంబంధించిన లింకు డాక్యుమెంట్లు (property link documents) బ్యాంకువాళ్ల దగ్గరే ఉండిపోయాయి. ఎన్నిసార్లు బ్యాంకుకి వెళ్లినా, "మీపత్రాలు ఎక్కడఉన్నాయో కనిపించడం లేదు, తర్వాతరండి" అని తిప్పి పంపి వేస్తున్నారు. ఆ లింకు డాక్యుమెంట్లు లేకుండా ఆ ఆస్తి అమ్మడం జరగనిపని. పోనీ వదిలేద్దామా అంటే 3లక్షలకు (2004 నాటికి) పైగా విలువ చేసే ఆస్తి. చూస్తూ చూస్తూ వదులుకోలేక, ఆ దిగులుతో దాదాపు కంటిమీద కునుకే కరువయ్యింది. ఆ డాక్యుమెంట్లు దొరకడం దాదాపు అసాధ్యం అని ఎంతో దిగులుపడి పోయాను. సాఫ్ట్'వేర్ కంపెనీలో పని చేస్తున్న మా చిన్నకుమారుడు లక్ష్మీనారాయణ, నా దిగులు చూసి ఆ మూడు లక్షలు నేను మీకు ఇస్తాను, మీరు దిగులు పడకండి అన్నాడు. కానీ నేను అంగీకరించలేదు. ఇంతలో కాలేజీ లో H.O.D. గా పని చేస్తున్న మా పెద్ద కుమారుడు రామమోహన్ తన సహఅధ్యాపకుల్లో ఒకరిద్వారా వెంకయ్యస్వామి మహత్యం తెలుసుకుని, ఆ స్వామిదివ్యలీలలను తెలిపే 'అవధూతలీల' గ్రంధాన్ని తెచ్చిఇచ్చి చదవమన్నాడు. నేను చదవటం పూర్తి చేసినరోజు రాత్రే స్వామివారు నాకలలో తంబురతో దర్శనం ఇచ్చి, నావీపు తట్టి **"నీ కాగితాలు**

**వస్తాయిలేయ్యా! దిగులుపడబాక"** అన్నారు. నేను ఎంతో ఆశ్చర్యానందాలతో సమయం చుస్తే తెల్లవారి 5గం|| అవుతోంది. మాములుగా తెల్లవారు ఝామున వచ్చేకలలు నిజమవుతాయంటారు. కానీ ఎలాసాధ్యంఅవుతుంది అని కొంతసంశయం తో ఎదురు చూసాను. ఆహా! ఏమి ఆ వెంకయ్య స్వామి వారి అపారకరుణా, శక్తి సామర్థ్యాలు!! నేను తిరిగి ఏ ప్రయత్నమూ చేయకుండానే, సాయంత్రం 4 గం|| లకు S.B.I. విజయవాడ, గన్నవరం బ్రాంచి మేనేజరు ఫోన్చేసి మీ కాగితాలు దొరికినాయి, అవి మీ భార్యపేరు మీద ఉన్నాయి కనుక, ఆమెను తీసుకువచ్చి సంతకంచేయిస్తే, ఇచ్చేస్తాము అన్నారు.వెంటనే ఇద్దరమూ వెళ్లి ఆ డాక్యూమెంట్లు తెచ్చుకున్నాము. ఈ విధంగా అసాధ్యం అనుకున్న నాపనిని సుసాధ్యం చేసిన స్వామి వారి ఋణం నేను ఎప్పటికీ తీర్చుకోలేను. నా మానసిక వేదనని ఒక్క క్షణంలో దూరం చేసిన స్వామి వారిని నిత్యం స్మరించుకుంటూ వీలున్నప్పుడంతా గొలగమూడి వెళ్లి దర్శనం చేసుకుంటున్నాను.

**<u>ఓం నారాయణ - ఆది నారాయణ</u>**



సూచన : ఎవరైనా తమకు జరిగిన స్వామివారి  దివ్య అనుభావాలును మాతో పంచుకోవచ్చు.

అవకాశాన్నిబట్టి  వాటిని e – magazine లో ,పునర్ముద్రణ లోను ప్రచురించవచ్చు.

కాంటాక్ట్-నంబర్స్:7019123548,9177070632 .